
నాలుగవ గదిలో
నాట్యమయూరి
GANGOTHRI RAMAGIRI

Nalugava Gadilo

# NATYAMAYURI

Gangothri Ramagiri

B.Com. (Gen)-IIIrd Year

TSWRDC, Nizamabad

SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

Sri.D. RONALD ROSE

Secretary, TSWREIS

| | | |
|---|---|---|
| Book Title | : | **Nalugava Gadilo Natyamayuri** |
| Author | : | Gangothri Ramagiri |
| Editor | : | Dr. K. Sandhya Deepthi |
| ISBN | : | 9789395944151 |
| First Edition | : | 2022 |

Copyright© **Gangothri Ramagiri**

The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**

Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

The 100 A.M. Project

SCHOOL OF

EMERGING WRITERS

TSWRDC, Nizamabad
www.schoolofemergingwriters.com
schoolofemergingwriters@gmail.com/ 98495 47239

# Author's Note

A deep-seated interest in horror stories pulled my heart to a new meaning to the thoughts that spring in may mind on seeing and experiencing certain things, in everyday life. Eventually, I merged all my experiences into a script.

In my childhood, I used to narrate some horror stories to my friends. This prolonged Interest resulted in bringing out this book. My humble gratitude goes to our institution, TSWRDC(W) Nizamabad, Principal, K. Lavanya Madam and Dr. K. Sandhya Deepthi Madam who encourage our innovative ideas and help to develop our skills. I truly thank Palthya Kartheeka, BA II year, TSWRDC, Nizamabad for traveling along and presenting refreshing artwork to my story. My heartfelt thanks to E. Gouthami Madam for patiently typing, designing and developing this work through many productive interactive sessions. We see a ray of hope in life, as our talents are nurtured in all possible ways.

This success draws it inspiration from the best motivational words by my senior sister, exceptionally talented poet, singer, a true leader Sada Panga who empowered and encouraged young writers like me and made to put forward the whole ideas in the form of this horror story "Nalugava Gadhilo Natyamayuti". It involves the story of Classical dance and I tried my best to give the tune to "Muvvalu" while dancing. A special interest in dancing evolved with the influence of my dance master, Prashanth Thota. I want to dedicate this achievements to my parents who sacrificed their whole life to be by my side, and supported me in all aspects.

Each chapter in this book has surprise ending s; a sense of fear, leads to empathize with the characters engaged in the story. I promise you that this work will evolve in its own style and inspire more and more writers & readers to proliferate and engage around the genre of horror fiction.

Gangothri Ramagiri

CHIEF EDITOR:

Dr. K. Sandhya Deepthi

EDITOR:

Sada Panga

ILLUSTRATIONS BY:

Kartheeka Palthya

## Editor's Acknowledgement

Offering my heartfelt thanks to Ms. Sada Panga, Alumna, TSWRDC, Nizamabad for offering her unceasing support in adeptly editing this work. My sincere thanks to Emmadishetty Gowthami, Graphic Designer, Nizamabad for patiently engaging in type setting and designing process and Alluri Krishna Prasad Garu, Paramount Publishers, Hyderabad for offering timely help with the allotment of ISBN's and also bringing out the printed version of the book. I also thank Kartheeka Palthya (B.A. II) for helping the poet improvise her ideas into wonderful sketches in the book. I specially thank Ms. K. Lavanya, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank all my colleagues for extending their support towards all the reading and writing programmes at the college.

I thank the following esteemed officials at the Head Office, TSWREIS, Hyderabad for their warm support, effective feedback and direction at every phase of the book publishing process and making the journey smooth for our young and upcoming authors — Chandrakanth Reddy Sir for patiently listening to us and giving their valuable time and inputs which helped us immensely to kickstart the writing activities, Dr. A. Bhanuprasad, for proficiently guiding us in overcoming lags and to speed up the publishing process, Muhammed Hussain Garu, for taking interest and introducing me to one of the best artists, Lingaraju Sir. My cordial thanks to Mr. Varun Sharma for showing earnest enthusiasm towards understanding the intellectual and creative contexts of student community and Dr. Pavani Ayinampudi for continually sharing and reflecting through her own poetic journeys; reinforcing a worthwhile literary engagement. I owe my sincere thanks to Government of Telangana for supporting literary projects as these which remain a cornerstone of scholarly repertoire and exchange.

My deep gratitude goes to Sri.D. Ronald Rose, Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects as we look forward to create an extensive creative expression among students — also for the the smooth execution of 100 A.M. project and supporting School of Emerging Writers at TSWRDC, Nizamabad.



Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad

| S.No. | Title | Page. No. |
| --- | --- | --- |
| 1. | ముచ్చలకల నెరవేరుతుందా | 1 |
| 2. | Chapter - 1 | 2-3 |
| 3. | Chapter - 2 | 4-5 |
| 4. | Chapter - 3 | 6-9 |
| 5. | Chapter - 4 | 10-13 |
| 6. | Chapter - 5 | 14-17 |
| 7. | Chapter - 6 | 18-21 |
| 8. | Chapter - 7 | 22-23 |
| 9. | Chapter - 8 | 24-27 |
| 10. | Chapter - 9 | 28-31 |
| 11. | Chapter - 10 | 32-35 |
| 12. | Chapter - 11 | 36-39 |
| 13. | Chapter - 12 | 40-43 |
| 14. | Chapter - 13 | 44-45 |
| 15. | Part -2 | 46-79 |

# మువ్వలకల
# నెరవేరుతుందా ?



సృష్టిలో పాసిటివ్ ఎనర్జి ఉంటుందని మనం ఏ విధంగా నముత్మున్నామో అదే విధంగా నెగిటీవ్ ఎనర్జి కూడా సమానంగా ఉంటుందని నమ్మే ఈ కృత్రిమ కాలంలో జరిగిన వింత "కథనే" ఇది.



# CHAPTER - 1

ఒక నగరంలో భారతి డిగ్రీ కళాశాల ఉండేది. ఇందులో ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు “అనురాగానికి, ఆప్యాయతకు మారుపేరు”. ఇంత అద్భుతమైన కళాశాలలో ఐదుగురు అమ్మాయిలు శృతిక, పౌర్ణిమా, వైశాలి, చంద్రిక, లక్ష్మి ఎల్లప్పుడు సంతోషంగా ఉంటూ, ప్రతీ రంగాలలో రాణిస్తుండేవారు. ఉపాధ్యాయులు వీరిని ఎప్పుడూ అభినందిస్తుండేవారు. ఇంత అందంగా, సాఫీగా సాగుతున్న వారి జీవితాలను ఒకేఒక “ఆటంకం” కదిలించింది.






# CHAPTER - 2

వీళ్ళందరూ ఒక రోజు సాయంత్రం 6.00 గంటల సమయంలో నాలుగవ అంతస్తుల్లో ఉన్న అన్ని గదులను చూస్తూ చివరి అంతస్తుకు వెళ్ళారు. చివరి అంతస్తును చూస్తూ “ఇక్కడ గదులన్నీ చిందరవందరగా ఉన్నాయి ఏంటి?” అని అనుకుంటూన్నారు. అన్ని గదులను చూస్తుండగా, వీరు రెండవ గదిలో ఉన్నప్పుడూ ఎక్కడినుంచో ఒక పెద్ద గ్లాసు పగిలిన శబ్దం వినిపిస్తుంది. “ఏంటా శబ్దం” అంటూ గబగబా భయంతో గదినుంచి బయటకు వస్తారు. ఆ శబ్దం ప్రక్క గదినుంచి వచ్చింది అనుకొని మూడవ గదికి వెళ్ళి చూస్తారు. వారికి అక్కడ ఏ వస్తువు పగిలినట్లు కనిపించలేదు. “ఇదేంటి అంతగట్టిగా పగిలిపోయిన శబ్దం వినిపించింది కదా! కాని ఇక్కడ చూస్తే ఏమీ లేదేంటి?” అని వైశాలి అంటూండగా ప్రక్క గది నుంచి గట్టిగా తలుపులు బాదినట్టు శబ్దం వినిపిస్తుంది. ఆందోళనతో గది నుంచి బయటకు వచ్చిన తరువాత, పౌర్ణిమ ఆ నాలుగవ గది తలుపులు తెరిచే సమయంలో లక్ష్మి, వద్దు పౌర్ణిమ ఇక్కడ వింత వింత శబ్దాలు వినిపిస్తూన్నాయి, తిరిగి వెళ్ళిపోదాం పదండి” అని అడ్డుకుంటుంది.

“మరి ఆ గదిలో ఏమి ఉండింటుంది?
అసలు ఆ శబ్దాలు రావడానికి
కారణం ఏమైయ్యుంటుంది?







# CHAPTER - 3

లక్ష్మి ఎంత చెప్పినా వినకుండా, ఇలాంటి విషయాలపై ఎక్కువ ఆసక్తి చూపుతు పౌర్ణిమ "కొద్దిసేపు ఆగండి, లోపల ఏం ఉందో చూద్దాం, ఇంత చిన్న విషయానికి ఎందుకు అంతలా భయపడుతున్నారు" అంటూ ఆమే గది తలుపులు నెమ్మదిగా తెరుస్తుంది. పౌర్ణిమ వెనకాలే శృతిక, చంద్రిక, లక్ష్మి, వైశాలి గజగజ వణుకుతూ కళ్ళు మూసుకొని నెమ్మదిగా అడుగులు వేశారు. వాళ్ళు లోపలికి వెళ్ళి చూసే సరికి గది అంతా పరిశుభ్రంగా మరియు నిశ్శబ్ధంగా కనిపిస్తుంది. అప్పుడు పౌర్ణిమా ఇలా అంటుంది "చూడండి ఇక్కడ ఏమిలేదు, మీరే అనవసరంగా భయపడుతున్నారు"

**వైశాలి :** అలా ఎలా అంటున్నావ్ పౌర్ణిమా? గది నుంచే కదా గ్లాస్ పగిలిన శబ్దం, తలుపులు కొట్టిన శబ్దం వినిపించింది. కాని లోపలికి వచ్చిచూస్తే ఏమిలేదు."

**చంద్రిక :** అవును కదా! వైశాలి! మనం ముందు చూసిన గదులన్ని చిందవందరగా ఉన్నాయి, కాని ఎవరో ఇక్కడ ఉంటున్నట్టు శుభ్రంగా ఉంది.

ఇలా వీరందరి మధ్య సంభాషణ జరుగుతున్న సమయంలో



**పౌర్ణిమ :** ఇలా మనస్సులో అనుకుటుంది. 'అవును వీళ్ళు చెప్పింది కూడా నిజమే కదా!

వెళ్ళి పోదాం పదండి అని లక్ష్మి ఆందోళన, భయంతో అంటుంది. సరే ! అని వాళ్ళందరూ బయటకు అడుగులు వేసే సమయంలో, పౌర్ణిమకు ఒక పాతపెట్టే కనిపిస్తుంది. పెట్టే కనిపించింది, అని పౌర్ణిమ చెప్పే సమయంలో, వాళ్ళ స్నేహితులు ఈమెను బయటకు తీసుకెళ్ళిపోతారు. కాని ఆమె దృష్టి మొత్తం పెట్టే పైన్నే ఉంటుంది. వీళ్ళు బయటకు వచ్చిన తరువాత ఆ గది తులుపులు వాటంతటఅవే యదావిధిగా మూసుకుపోతాయి.







GANGOTHRI RAMAGIRI



# CHAPTER - 4

వీళ్ళందరూ కలిసి, వాళ్ళగదిలోకి వచ్చిన తరువాత వాళ్ళల్లో మరింత భయాందోళనలు పెరిగాయి. ఆ గది నుంచి వచ్చేసారు కానీ, అక్కడ చూసిన విషయాలు మాత్రం మర్చిపోలేకపోతారు, వాటిని పదే పదే గుర్తుచేసుకుంటూ ఏ పనిని సక్రమంగా చేయకపోవడం, చదువులో వెనకబడడం, అందరూ ఒకే దగ్గర కూర్చోని దీనంగా ఆలోచించడం, ఉపాధ్యాయులు పాఠాలు చెప్పుతున్నా సమయంలో దృష్టి పెట్టకపోవడం అది గమనించిన ఉపాధ్యాయులు వారిని ప్రశ్నించినారు. వాళ్ళు మాత్రం ఎంత అడిగినా సమాధానం చెప్పరు, మౌనంగా ఉంటారు. ఇలా జరుగున్న సమయంలో ఫైనల్ ఎగ్జామ్స్ కూడా వచ్చేసాయి. పరీక్షలటైమ్‌లో కూడా వాళ్ళు చదువుపై దృష్టి పెట్టకుండా అదే ఆలోచనలో మునిగితేలుతూ ఉంటారు. చివరికి రిసల్ట్ వచ్చేసరికి అతి తక్కువ మార్కులతో పాసవుతారు. ఎప్పుడూ ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యేవారు, ఇప్పుడు ఎందుకు ఇంత తక్కువ మార్కులు వచ్చాయని ప్రధానోపాధ్యాయురాలు వాళ్ళని పిలిచి “ఎందుకు ఇలా తక్కువ మార్కులు వచ్చాయి? అసలు మీకు ఏమైంది? ఏ పనినీ సక్రమంగా చేయడం లేదంటా? ఎప్పుడు చూసినా దీనంగా ఉంటున్నారంటా? అని ఈ విధంగా అడుగుతుంది.



ఎంత అడిగినా వాళ్ళు మౌనంగా తలదించుకొని ఏడుస్తూ ఉంటారు? తరువాత వీళ్ళు తరగతి గదిలో కూర్చున్న సమయంలో

**చంద్రిక :** "నాకు ఎందుకో భయంగా ఉంది మేడమ్స్‌కి ఈ విషయం గురించి చేప్పేద్దామా! అని అంటుంది."

**శృతిక :** వద్దు చంద్రిక, ఈ విషయం చెపితే ఎవ్వరు నమ్మరు. మనకే ఈ విషయం గురించి పూర్తిగా తెలియదు కదా! అని అంటుంది.

మిగిత వాళ్ళందరూ కూడా "అవును ఈ విషయం గురించి ఎవ్వరికి చెప్పిన లాభం లేదు. మౌనంగా ఉండడమే మంచిది అని అంటారు. కానీ పౌర్ణిమ మాత్రం ఆ గది గురించి, అందులో ఉన్న పెట్టే గురించి ఆలోచిస్తూనే ఉంటుంది.










GANGOTHRI RAMAGIRI



# CHAPTER - 5

ఆ విషయం గురించి మర్చిపోదాం అనుకుంటారు కానీ, అవే కలలై పీడిస్తూ ఉంటాయి. ఒక రోజు మధ్యాహ్నం పౌర్ణిమా వరండాలో నిలుచొని నాలుగవగదిని దీనంగా చూస్తూ ఆమే మనస్సులో ఇలా అనుకుంటుంది. “అసలు మాకే ఇలా ఎందుకు జరుగుతుంది? ఆ గదిలో ఏముంది? అక్కడ ఏం జరుగుతుందో నేను కచ్చితంగా తెలుసుకోవాల్సిందే. ఈ రోజు సాయంత్రం అక్కడికి వెళ్ళతాను, “ఈ విషయం మా స్నేహితులకి చెపితే వాళ్ళు నాతో రారు నన్నుకూడా వెళ్ళనివ్వరు. అందుకే వారికి చెప్పకుండా నేను ఒక్కదానినే వెళతాను.” సాయంత్రం కాగానే డిన్నర్ తొందరగా చేసి, ఎవ్వరికి చెప్పకుండా ఎవరి కంటా పడకుండా చివరి అంతస్తులో ఉన్న నాలుగవ గది ముందు నిలుచొని నెమ్మదిగా తులుపులు తెరిచి లోపలికి వెలుతుంది. అక్కడ చూసేసరికి నిశ్శబద్దంగా, ప్రశాంతంగా ఉంటుంది. “ఇక్కడ ఏం లేదు, అనవసరంగా మేమే బయపడ్డాం కావచ్చు” అనుకొని వెనక్కి తిరిగి వెళ్ళిపోదాం అని అనుకునే సమయంలో తనని ఎవరో “పౌర్ణిమా...” అని పిలిచినట్లుగా వినిపిస్తుంది. వెనక్కి తిరిగి చేసే సరికి ఎవరూ ఉండరు, భయంతో వెళ్ళిపోదాం అని అనుకునే సమయంలో తలుపులు హఠాత్తుగా పెద్దశబ్దంతో మూసుకుపోతాయి. తలుపులు, కిటీకి అద్దాలపై చేతిముద్రలు వాటంతట అవే కనిపిస్తాయి. దానితో ఆమే యొక్క గుండె (90 కి) తొంభైకి పైగా కొట్టుకుంది.



కాలి మువ్వలశబ్దాలు వినిపిస్తాయి, కానీ కంటికి మాత్రం కనిపించవు. తెల్లగోడలమీద రక్తపు మరకలతో కూడిన చేతి ముద్రలు కనిపిస్తూ, మాయమవుతాయి. భయంతో కూడిన ఏడుపు శబ్దాలు వినిపిస్తాయి. అలాగే ఆమె నిలబడిన స్థలంలో ఫ్యాన్ పై నుండి తెలుపు రంగు దుప్పట్టా పౌర్ణిమపై పడుతుంది వెంటనే ఆ దుప్పట్టాని భయంతో విసిరేస్తుంది. అప్పుడు ఆమె ఆ దుప్పటాకి అంటినా మరకలను గమనిస్తుంది. వెంటనే అక్కడకు వెళ్ళి ఆ దుప్పట్టను (చున్ని) తీసుకొని, దానికి ఉన్న మరకలు పరిశీలించి చూస్తే అవి రక్తపు తోని కూడి ఉన్నది. అదే సమయంలో మరోవైపు ఆ గదిలోని కిటికీ అద్దాలు అన్ని ఒకేసారి హటత్తుగా పలిగిపోతాయి, వీటన్నింటిని భరిస్తూ పౌర్ణిమ అరుపులు కేకలు వేస్తుంది. వెంటనే అన్ని శబ్దాలు వాటంతటఅవే ఆగిపోయి గది పరిశుభ్రంగా మళ్ళీ మామూలు స్థితికి మారిపోతుంది. అప్పుడు పౌర్ణిమ తన స్నేహితులను పిలుద్దామని అనుకునే సమయంలో. మళ్ళీ పౌర్ణిమా.... అని పిలుపు వినిపిస్తుంది. భయంతో పౌర్ణిమ నెమ్మదిగా గుటకలు వేస్తూ, ఎవరూ? అని అడుగుతుంది.










GANGOTHRI RAMAGIRI



# CHAPTER - 6

“భయపడకూ... నిన్ను నేనేమి అనలేదూ కదా....?
నేనేమి చేయలేదు కదా! అవునూ....

నువ్వు నన్ను చూడాలనుకుంటున్నావా?

అయ్యో..... కానీ నాకు రూపంలేదే! నీకు ఎలా కనిపించాలి! అంటూ ఏడుస్తూ భయంకరంగా ఏడుపుల శబ్దం వినిపిస్తుంది. పౌర్ణిమ కోసం మరోవైపు ఎప్పటినెంచో వెతుకుతున్న తన స్నేహితులు అదే సమయానికి పౌర్ణిమ ఉన్న నాలుగవ గది దగ్గరకి వచ్చి హఠాత్తుగా ఆ గది తులుపులు తడతారు. అలా తట్టగానే తలుపులు తెరుచుకుంటాయి. అప్పుడు పౌర్ణిమా ఆ గదిలోన ఒక మూలన నిలుచొని వనుకుతూ ఉండటం వారు చూస్తారు. స్నేహితులను చూసిన పౌర్ణిమ వెంటనే వారి దగ్గరికి వెళ్ళి కంగారు పడుతూ “ఇక్కడినుండి వెళ్ళిపోదాం పదండి!” “అయినా మీరెందుకు వచ్చారు ఇక్కడికి?” అని వారిని ప్రశ్నించి, వాళ్ళందరిని తీసుకొని వాళ్ళ గదికి వెలుతుంది.

గదికి వెళ్ళిన తరువాత జరిగిన విషయం అంతా చెపుతుంది. పౌర్ణిమ చెప్పింది విని శృతిక, వైశాలి, చంద్రిక, లక్ష్మి చాలా భయపడుతారు.

“ఉపాధ్యాయులకి చెపుదామన్న నమ్మరు”,

“అసలు ఈ సమస్య నుండి ఎవరు మనల్ని రక్షిస్తారు”? అని వైశాలి అంటుంది.

“అమ్మో వద్దూ...! ఈ సమస్య గురించి ఉపాధ్యాయులకి చెప్పడమా!” అని శృతిక అంటుంది.” ఏం కాదు ఒకసారి ఉపాధ్యాయులతో ఈ విషయం గురించి చర్చిద్దాం. మళ్ళీ ఈ సమస్య ఎక్కువయితే ఉపాధ్యాయులతో ముందే ఎందుకు చెప్పలేదని, మనమే తిట్లు పడాల్సి వస్తుందని చంద్రిక తన స్నేహితులతో చెప్తుంది.

“వారికి చెప్పడం అవసరం లేదు. మీరు అక్కడికి ఎందుకు వెళ్ళారు అని మనల్నే తిడతారు” అంటుంది లక్ష్మి. “హా... ఇది నిజమే! అసలు మనమే పైకి ఆ గదివైపు వెళ్ళకుండా ఉంటే సరిపోతుంది ఇంకా వారందరికి చెప్పడం దేనికి? ఎటు వెళ్ళినా అందరం కలిసే వెళ్దాం. ఇక మనం బయపడాల్సి అవసరం ఉండదు అని పౌర్ణిమ మాట్లాడుతుంది. అప్పుడు ఆమె మాటల్ని వారి స్నేహితులు అంగీకరించి, సరే అని ఒప్పుకుంటారు. అలా ఆ రోజు గడిచిపోతుంది.

“ వారి అంగీకరం తరువాత

జరిగిన విషయం ఏమిటి?”







GANGOTHRI RAMAGIRI



# CHAPTER - 7

చంద్రిక, స్నేహితులతో ఇలా చెప్తుంది "వాష్‌రూమ్స్‌కి వెళ్ళేటప్పుడు అందరం కలిసి వెలుదాం. ఒక్కొక్కరుగా మాత్రం దయచేసి వెళ్ళకండి. ముఖ్యంగా పౌర్ణిమ నువ్వే, మాకు చెప్పకుండా ఒంటరిగా ఏటూ వెళ్ళకు "హా.... సరే" అని పౌర్ణిమ భయపడుతూ అంటుంది.

వారు అనుక్షణం భయపడుతూ ఎక్కడికి వెళ్ళాలన్నా అందరూ కలిసి కట్టుగానే వెళ్తరు. ఇలా రెండు రోజులు గడిచాయి. మూడవ రోజు రాత్రి 12 గంటల సమయంలో పౌర్ణిమ దాహంతో నీటికోసం నిద్రలేస్తుంది. పక్కనే ఉన్న వాటర్ బాటిల్ తీసుకొని నీళ్ళు తాగుతూ కిటికి వైపు చూడగానే, చివరి అంతస్తులో నాలుగవ గది ముందు లక్ష్మి కనిపిస్తుంది తను లక్ష్మియేన? కాదా? అని పౌర్ణిమ తన పక్కకు చూసే సరికి లక్ష్మి కనిపించదు. బయట నాలుగవ గది ముందు ఉన్నది లక్ష్మియే అని, పౌర్ణిమ బయటికి వచ్చి చూస్తే ఆ నాలుగవ గది ముందు లక్ష్మి ఏదో సమస్యలో చిక్కుకొని తనని ఎవరో కొడుతూ గది లోపలికి లాక్కువెళుతున్నట్టు, ఆమే అరుస్తున్నట్లు పౌర్ణిమకి కనిపిస్తుంది. పౌర్ణిమ వెంటనే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయ్యకుండా పరిగెత్తుకుంటూ వెళ్ళి చివరి అంతస్తులో ఉన్న నాలుగవ గది తలుపులు తెరచి లోపలికి వెళ్ళేసరికి అక్కడ లక్ష్మి కనిపించరు.





# CHAPTER - 8

"అసలు ఇక్కడ ఏం జరుగుతుంది! అంతా మాయలాగా అనిపిస్తుంది. ఏదీ నమ్మశక్యంగా లేదు. నాకు ఇలా ఎందుకు జరుతుంది అని పౌర్ణిమ మనస్సులో అనుకుంటూ తిరిగి వెళ్ళిపోదామని వెనక్కి తిరిగే సరికి తలుపులు మూసుకుంటాయి. ఆమెకి ఇంకా భయం ఎక్కువ అవుతుంది. ఆ గదిలో ఉన్న ఒక పెట్టె నుండి శబ్దం టక్ టక్ అంటూ మొదలవుతుంది. ఆ శబ్దం వింటున్న పౌర్ణిమా తన అడుగులు ఆ పెట్టె వైపు మళ్ళిస్తుంది. ఆ పెట్టె తెరచి చూసే సరికి అందులో కాలి మువ్వలు (గజ్జెలు) కనిపిస్తాయి. ఆ గజ్జెలను తీసుకొని చూస్తుండగా కిటికీలోంచి విపరీతమైన గాలి మొదలౌతుంది. ఆమె వెనక నుండి ఎవరో గజ్జెలు కట్టుకొని పరుగెడుతూ తన వైపు వస్తున్నట్లు గజ్జెల శబ్దం వినిపిస్తుంది. దాంతో ఆమె ఉలిక్కి పడుతుంది. పౌర్ణిమా!..... అని గంభీరమైన గొంతుతో "ఆ గజ్జెలు నావి, అవంటే నాకు చాలా ఇష్టం". అప్పుడు పౌర్ణిమా " అసలు ఎవరు నువ్వు?" ఎందుకు ఇంతలా భయపెడుతున్నావ్! "నీకేం కావాలి? అసలు నానుంచి నువ్వేం కోరుకుంటున్నావ్" అని అనగానే ఆ గదిలో ఒక పెద్ద వెలుగు వెలువడుతుంది. ఆ వెలుతురు చూడలేక పౌర్ణిమ కళ్ళు మూసుకుంటుంది. తను కళ్ళు తెరచి చూసేసరికి ఒక అమ్మాయి రూపం కనిపిస్తుంది. తనను చూసిన పౌర్ణిమ నోటి నుండి మాటలు రాకుండా అలాగే నిల్చుండిపోతుంది.







GANGOTHRI RAMAGIRI



ప్రత్యేక్షమైన అమ్మాయి, పౌర్ణిమ అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పి, తన జీవితంలో జరిగిన కథ గురించి మరియు తనకి ఏం కావాలో అంతా పౌర్ణిమతో వివరిస్తుంది. ఆమె చెప్పింది వింటున్న పౌర్ణిమ కంటతడి పెట్టుకుంటూ, “నేను నిన్ను తప్పుగా అర్థం చేసుకున్నాను, నన్ను క్షమించు! నీ కథ విన్నవారు ఎవరైన సరే కన్నీరు కార్చాల్సిందే” నీకు నేను సహాయం చేస్తాను నీ కోరికను నేను నెరవేర్చుతాను దాని గురించి నీవేం చింతించకు” అని అనగానే ఆ అమ్మాయి రూపం మాయమవుతుంది. పౌర్ణిమ ఆ గది నుంచి వెళ్ళిపోయి ఆ అమ్మాయికి జరిగిన సంఘటన గురించి ఆలోచిస్తూ ఉంటుంది.






# CHAPTER - 9

“తెల్లవారితే అమావాస్య హాస్టల్ ముందున్న స్మశాన వాటికలో కుక్కలు అరుస్తూ ఉంటాయి. ఎందుకంటే స్మశానం ముందు నుండి ఎరుపు రంగు కారు వస్తుంది. అది వస్తున్న సమయంలో హఠాత్తుగా ఒక కాకి ముందు నుండి వచ్చి కారు యొక్క అద్దానికి గుద్దుకొని రక్తం చిందించి అక్కడే మరణిస్తుంది. ఇది జరిగిన వెంటనే వాళ్ళు కారు ఆపి దిగి చూసి “ఇదేంటి కాకి ఎదురుపడింది ఇలా జరిగితే అశుభం కాదా! సార్ ” మరోవైపు కుక్కలు కూడా అరుస్తున్నాయి. మనం ఏమైనా రాహుకాలంలో బయలుదేరామా! అని శేఖర్ తనతో ఉన్న ఓబుల్ పతి సార్‌తో అంటాడు. అప్పుడు ఓబుల్ పతి సార్ “అదేం లేదు ఈ రోజుల్లో అలాంటివి ఏమీ ఉండవు ముందు నువ్వు ఆ కారును శుభ్రం చేయి మనకు అంత సమయం లేదు చాలా పనులు ఉన్నాయి.” అని ఆయన కారులో కూర్చోగానే శేఖర్ కారును శుభ్రం చేసి హాస్టల్‌కి బయలుదేరతారు. అప్పటికి ఇంకా కుక్కలు అరుస్తూనే ఉన్నాయి. ఎందుకు అలా కుక్కులు అరుస్తున్నాయని వాచ్‌మెన్ గమనిస్తుండగా స్మశానం ముందు నుండి ఎరుపు రంగు కారు హాస్టల్ వైపు వస్తుంది. అది చూసిన వాచ్‌మెన్ గేట్ తెరవగానే కారులోనికి వచ్చింది. ఈ కారు రావడం పౌర్ణిమ గమనిస్తుంది. కారులో వచ్చినవారు డాన్స్ ప్రోగ్రాం (నృత్య ప్రదర్శన) గురించి ప్రధానోపాధ్యాయురాలితో మాట్లాడడానికి వచ్చారని తెలుసుకుంటుంది. “నేను ఈ విషయాన్ని ఆ అమ్మాయితో చెప్పాలి” అని తొందరగా నాలుగవ గదిలోనికి చేరుకొని ఆ అమ్మాయి ఆత్మతో ఇలా చెప్తుంది.







"నీవు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న సమయం వచ్చేసింది. నేను నీకు సహాయం చేసే రోజులు మొదలవుతున్నాయి. ఒక కారులో ఇద్దరు మాస్టర్లు డాన్స్ ప్రోగ్రాం గురించి ప్రధానోపాధ్యాయురాలితో మాట్లాడడానికి వచ్చారు. ఇలా పౌర్ణిమ ఎంత చెప్పిన ఆ అమ్మాయి ఆత్మ మాత్రం ఏం సమాధానం ఇవ్వదు. చివరికి పౌర్ణిమకి విసుగు వచ్చి "ఏం అయ్యింది నీకు అసలు నీ మనసులో ఏముంది, ఎందుకు సమాధానం ఇవ్వట్లేదు" అని అనేలోపే, ఆ గదిలో గోడపై ఉన్న వైట్ బోర్డుపై అక్షరాలు వాటంతటవే ఉల్టా క్రమంలో వస్తుంటాయి. అది చూస్తున్న పౌర్ణిమ అమ్మాయి ఆత్మనే తనకి ఏదో చెప్పాలనుకుంటుందని గ్రహించి అలాగే చూస్తూ నిల్చుండిపోతుంది. చివరికి వైట్ బోర్డుపై రాయడం పూర్తవగానే ఆ బోర్డు ఉల్టా అవుతుంది. దానిపై LET'S START THE GAME అని కనిపిస్తుంది. అది చూసి పౌర్ణిమ కొంచెం చిరునవ్వుతో సరే అని స్పందిస్తుంది. వెంటనే ఆ అమ్మాయి ఆత్మ పౌర్ణిమ శరీరంలోకి ఆవహించి కారెక్కబోతున్న మాస్టర్లను కిటికీ నుంచి చూస్తుంది. ఎవరో చూస్తున్నట్లు మాస్టర్లకి అనిపించి తిరిగి చూసే సరికి అక్కడి నుండి ఎవరో వెళ్ళిపోతున్నట్లు చూస్తారు. పౌర్ణిమ కళ్ళు ఎరుపు రంగులోకి మారి తన చెంపలపై పగుళ్ళ గీతలు, పెదాలపై నుండి రక్తం కారుతూ ఇలా ఒంటి నిండా గాయాలతో అరుపులు కేకలు వేస్తూ ఏడుస్తుంది.

"పౌర్ణిమని ఆత్మ ఆవహించింది కదా!
తరువాత ఏం జరుగబోతుంది"
"అసలు కథ ఇప్పుడు మొదలవుతుంది"



# CHAPTER - 10

తరువాత రోజు ఉదయం వాళ్ళ తరగతి గదిలో ఉపాధ్యాయురాలు వచ్చి అమ్మాయిలు డాన్స్ ప్రోగ్రాంకి నిన్న సర్కులర్ వచ్చింది చేయాలనుకునే వారు ప్రాక్టీస్ చేసుకోండి. అని చెప్పగానే పౌర్ణిమ ఉపాధ్యాయురాలి గారి దగ్గరికి వెళ్ళి హడావిడిగా డాన్స్ ప్రోగ్రాం గురించి ప్రశ్నలు వేస్తుంది. పౌర్ణిమను అలాగే ఆశ్చర్యంతో చూస్తున్న ఉపాధ్యాయురాలు, సరే నువ్వు ముందు ప్రాక్టీస్ చెయ్యి నేను నీతో తర్వాత మాట్లాడుతాను అని చెప్పి వెళ్ళిపోతుంది. పౌర్ణిమ వెళ్ళి తన కూర్చీలో కూర్చొని అలాగే దీనంగా ఆలోచిస్తూ ఉన్న సమయంలో ఆమె కళ్ళు భయంకరమైన ఎరుపు రంగులోకి మారుతాయి. ఆ సమయంలో పౌర్ణిమను చూస్తున్న ఒక అమ్మాయి, ఆకళ్ళను చూసి భయంతో నోటి మాట పడిపోతుంది. ఆ రోజు రాత్రి అందరూ పడుకున్న తరువాత పౌర్ణిమ లేచి నాలుగవ గదికి వెళ్ళి అక్కడ ఉన్న పెట్టెలోంచి గజ్జెలను తీసుకొని కాళ్ళకి కట్టుకొని చున్నీని నడుముకి కట్టుకొని నాట్య దేవతా విగ్రహానికి నమస్కరించి తన నాట్యాన్ని మొదలుపెడుతుంది. ఇలా రెండు రోజులు గడిచాయి. తరువాత రోజు అర్ధ రాత్రి లక్ష్మి దాహంతో నీళ్ళ కోసం లేచి తన ప్రక్కన చూసే సరికి పౌర్ణిమ కనిపించదు. గది మొత్తం చూస్తుంది. ఎక్కడా కనబడదు. దానితో మిగతా స్నేహితులను నిద్ర లేపి పౌర్ణిమ కనబడటం లేదని వాళ్ళతో చెప్తుంది. దానితో వాళ్ళు లేచి వాష్ రూంకి వెళ్ళిందేమో అని అనుకుంటారు.







GANGOTHRI RAMAGIRI





అనుకొని అలాగే నిద్ర పోతారు. కాని ఆ రోజు లక్ష్మీకి నిద్ర పట్టక అలాగే, మేల్కోని ఉంటుంది. చాలా సమయం వరకు వేచి చూస్తుండగా పౌర్ణిమ 2.30 నిమిషాలకు రావడం గమనిస్తుంది. తెల్లవారిన తర్వాత జరిగిన విషయం తన స్నేహితులతో చెప్తుంది. దీంతో వీళ్ళందరి దృష్టి పౌర్ణిమ పై మరింత పెరిగింది.



"పౌర్ణిమ పై వీళ్ళు ఎటువంటి నిర్ణయాలు తీసుకోబోతున్నారు?"

"పౌర్ణిమ ఎదుర్కొబోతున్న సమస్యలు ఏంటి? "

# CHAPTER - 11

వీరందరూ తరగతి గదిలో ఉన్నప్పుడు పౌర్ణిమను ప్రశ్నలు అడగటం మొదలుపెడతారు.

"పౌర్ణిమా అసలు నీకు ఏమైంది?"

"ఎందుకిలా ప్రవర్తిస్తున్నావ్?"

"మాతో సరిగ్గా ఉండటం లేదు ఎందుకు?"

"ఒంటరిగా రాత్రుల్లో ఎందుకు మేడపై ఉన్నా ఆ గదికి వెళుతున్నావ్?"

ఇలా ఎన్ని ప్రశ్నలు వేసిన పౌర్ణిమ ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉంటుంది. ఆ సమయంలో తన శరీరం బూడిద రంగులోకి మారిపోతుండడం చూసి వీళ్ళందరు చాలా భయపడతారు. వెంటనే గది తలుపులు మూసుకుపోతాయి. పౌర్ణిమ ఉన్న స్థలంలోనే ఉంటుంది. కాని మిగతా వాళ్ళందరికి పౌర్ణిమ వాళ్ళను కొట్టినట్లుగా అనిపించడం, విచిత్రమైన అరుపులు వినిపించడం, ఇలా దయ్యం వాళ్ళందరిని చాలా హింసిస్తుంది. ఆ రోజు రాత్రి సమయంలో చంద్రిక లిఫ్ట్‌హోల్ దగ్గరకు వెళ్ళి ముఖము కడుక్కుంటు పైకి చూసేసరికి ఒక అమ్మాయి తాడుతో ఉరి వేసుకొని వేళాడుతున్నట్లు కనబడుతుంది. అదే రోజు అర్ధరాత్రి సమయంలో వైశాలిని ఎవరో నిద్ర లేపుతున్నట్టు అనిపించి, "ఎవరు?" అని





GANGOTHRI RAMAGIRI



చూడగానే తెల్ల బట్టలు వేసుకున్న ఒక రూపం కనబడుతుంది. ఎవరు అని అనగానే బయటికి వెళ్ళిపోతుంది. బయటకు వెళ్ళి చూసేసరికి ఆ రూపం మెట్లు దిగి పారిపోతుంది. మరియు శృతిక కూడా గాఢమైన నిద్రలో ఉండగా ఆమెను ఎవరో పిలుస్తూన్నట్లు వినిపించి కళ్ళు తెరిచి చూసేసరికి ఫ్యాన్‌పైన ఒక భయంకరమైన రూపం వచ్చి ఆమె గొంతు పడుతుంది.

అలాగే లక్ష్మి పడుకున్న సమయంలో ఎవరో తలుపు తీసుకొని లోపలికి వచ్చి లక్ష్మి కాళ్ళు పట్టుకొని ఇడ్చుకుంటూ క్యాంపస్ గ్రౌండ్‌లో వదిలేసి మాయమవుతుంది. ఇలా సమస్యలు ఎదుర్కొన్న వీరు, తెల్లవారుజామున వెంటనే ఉపాధ్యాయులవద్దకు వెళ్ళి వీరు ఎదుర్కొన్న సంఘటనలను వారికి వివరించారు. ఇది వినగానే ఉపాధ్యాయులందరూ ఆశ్చర్యపోయారు.






# CHAPTER - 12

అప్పుడు ఉపాధ్యాయులు ఇలా అంటారు.

మీరేం భయపడకండి. మేం ఉన్నాం కదా! మాకు తెలిసిన ఒక వ్యక్తి "జోసేఫ్" ఉన్నాడు. ఇలాంటి సంఘటనల్లో ఇరుకున్న చాలా మందిని అతన కాపాడాడు. అతనికి చెప్పి ఈ రోజే రాత్రి సమయంలో రమ్మని చెప్తాను. మీరు ప్రశాంతంగా ఉండండి. రోజు గడిచింది. రాత్రి సమయం వచ్చింది. ఒక వైపు పౌర్ణిమ స్నేహితులు మరియు ఉపాధ్యాయులు జోసెఫ్ రాక కోసం ఎదురుచూస్తున్న సమయంలో జోసేఫ్ రానే వచ్చాడు. వీరందరూ కలిసి పౌర్ణిమ గురించి మాట్లాడుకుంటున్న సమయంలో పౌర్ణిమ నాలుగవ గదివైపు వెళ్ళడాన్ని వీళ్ళు గమనించారు. తన వెనకాలే వీళ్ళు కూడా ఆమెకు తెలియకుండా అడుగులు వేశారు. ఆమె గదిలోపలికి వెళ్ళి నాట్యదేవతకు నమస్కరించి, యథావిధిగా నాట్యం ప్రారంభించింది. ఇదంతా గమనిస్తున్న వీరందరూ హఠాత్తుగా లోపలికి వెళుతారు. ఒక్క సారిగా వాళ్ళను చూసిన పౌర్ణిమ కోపంతో ఒక్క సారిగా గంభీరంగా అరుస్తుంది. ఇప్పుడు జోసెఫ్ తన చేతిలో ఉన్న ప్రార్థించిన నీటిని పౌర్ణిమపై చల్లుతాడు. వెంటనే పౌర్ణిమ కుప్పకూలిపోయి అలాగే కూర్చొని భయంకరంగా ఏడుస్తుంది. జోసెఫ్ ప్రార్థించుతూ ఆమెను ప్రశ్నించడం మొదలు పెడతాడు.

"అసలు ఎవరు నువ్వు?"







GANGOTHRI RAMAGIRI



“ఎందుకు ఈ అమ్మాయిని ఆవహించావు?”

“అమ్మాయికి నీకు సంబంధం ఏమిటి?”

“ఎందుకు వీళ్ళని ఇలా హింసిస్తున్నావ్?”

“అసలు ఏం చేయాలనుకుంటున్నావ్, నీకేం కావాలి?”

ఇలా ఎన్ని ప్రశ్నలు వేసిన పౌర్ణిమ మాత్రం ఏం సమాధానం ఇవ్వదు. అప్పుడు జోసెఫ్ “నీవు ఏం చెప్పకపోతే ఇప్పుడే నిన్ను ఈ అమ్మాయి నుండి తొలగిస్తాను శాశ్వతంగా నిన్ను అంతం చేస్తాను” అని అనగానే పౌర్ణిమ “వద్దు వద్దు” అంటూ ఏడుస్తూ, చెప్తాను అంటుంది.






# CHAPTER - 13

పౌర్ణిమ తనకు జరిగిన కథను చెప్తుంది.

ఆ కథను విన్న వీరందరూ కన్నీరు కార్చారు. అప్పుడు ఉపాధ్యాయులు నీ కథ విన్న ఎవరైనా సరే కన్నీరు పెట్టాల్సిందే తల్లీ!" అంటూ, నీకు మేమంతా తోడుగా ఉన్నాం. నీవేమి చేయాలనుకుంటున్నావో దానిని నువ్వు మొదలుపెట్టు ఇలాంటివన్ని చెప్తూ ఆమెకు భరోసానిచ్చారు.

"ఇప్పుడు పౌర్ణిమ ఏం చేయనుంది?"
"అసలు పౌర్ణిమ వారికి చెప్పిన కథ ఏంటి?"
"ఆమెకు ఉన్న కోరికలేంటి?"
"ఏం జరిగింది?"




To be Continued...

# PART -2

## ఆమె కథ

నా పేరు మయూరి. నా జీవితం నాట్యం కోసం అంకితం. నా తల్లిదండ్రులు, ఎప్పుడూ అల్లరి చేస్తూ మా ఇంటిని నవ్వించే నా చిన్న తమ్ముడూ, ఇదే నా లోకం. వివాహం తరువాత మా తల్లిదండ్రులకు సంతానం లేదు. వారు చాలా సంవత్సరాలు గుళ్ళూ, గోపురాలు, అలా ఎంతోమంది స్వామిజీలను కలిసారు. ఎన్నో ఆసుపత్రులు ఎంతోమంది వైద్యులదగ్గరకు తిరిగారు. అప్పటికి ఎలాంటి ఫలితాలు లేవు. చివరకు నా తల్లి కడుపు పండింది. ఈ విషయం తెలిసిన తరువాత మా నాన్న మా అమ్మను కాలు కూడా కదపనివ్వకుండా ఇంటి పనీ, వంట పనీ, చివరకు తన పని కూడా ఎలాంటి అలసట చెందకుండా సంతోషంగా చేశారు. అలా కొన్ని రోజులు గడిచాయి. ఆ రోజు మహాశివరాత్రి మా నాన్న మా ఊరిలో ఉన్న శివాలయంలో నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ ప్రదర్శన కోసం గంగోత్రి అనే పవిత్రమైన దేవాలయం నుండి కొంత మంది గొప్ప కళాకారులను పిలిచారు. వారికి శివతాండవంలో పెట్టింది పేరు. వారి ఆశీస్సుల కోసం ఎంతోమంది ఎదురు చూస్తూ ఉంటారు.

వారిని కలవటానికి మా తండ్రికి కొన్ని సంత్సరాలు పట్టింది. మా నాన్న ఆరోజు ఆ ప్రదర్శన కోసం అంతా ఏర్పాటు చేశారు. నృత్య ప్రదర్శన మొదలైంది. అప్పుడు నా తల్లికి తొమ్మిది నెలలు నిండాయి.

శివతాండవం ప్రదర్శించే సమయంలో ఆ ధ్వని వల్ల







GANGOTHRI RAMAGIRI



కడుపులో కూతురి కదలికలు నా తల్లికి ఎంతో సంతోషాన్ని తెచ్చిపెట్టాయి. చివరకు నా తండ్రి ఎంతో దూరం నుండి వచ్చి కదలికలను పరిశీలిస్తూ చాలా సంతోషపడ్డారు. అప్పుడు ప్రక్కన ఉన్న వాళ్ళు మీ కూతురు శివతాండవాన్ని చూస్తు మీ కడుపులో సందడి చేస్తుందమ్మ అని అనగానే తల్లిదండ్రులయొక్క సంతోషానికి హద్దులేవు.

ఇంతలో పురిటినొప్పులు మొదలయ్యాయి. నా తల్లి ఆ నొప్పులను కూడా ఎంతో సంతోషంగా స్వీకరించింది. ఆ గొప్ప మహోత్సవంలో వేయికి పైగా దీపాలవెలుగులో ఒక చిన్న కాంతిలా సప్తఋషుల, నవగ్రహాల ఆశీస్సులతో ఆ పవిత్రమైన శివాలయంలో జన్మించాను.

నృత్య ప్రదర్శన చేయడానికి వచ్చిన కళాకారులు నా వద్దకి వచ్చి ఒక నిండు మనస్సుతో సంపూర్ణ ఆశీస్సులు అందించారు. ఆ ఆశీస్సులు మా తల్లిదండ్రులకు వెయ్యేనుగుల బలాన్నిచ్చాయి.

నా పుట్టుక మా ఊరిలో ఒక పండగ వాతావరణాన్ని తెచ్చిపెట్టింది. అన్న ప్రసన్నంలో నేను మువ్వలపట్టీల వద్దకు వెళ్ళాను. అప్పుడు నా తండ్రి శివయ్య ఇచ్చిన గొప్ప వరంలా భావించారు.

నా తండ్రి వినాయక చవితి రోజున ఊరి మీద గణపతిని సమర్పించారు. వారు నాకు అసలు ఎలాంటి కష్టాన్ని తెలియనివ్వకుండా ఎలాంటి లోటు లేకుండా అల్లారు ముద్దుగా పెంచారు.

నేను పెరుగుతున్న కొద్దీ నాతో పాటు నా అల్లరి కూడా ఎక్కువయ్యింది. నా తల్లి నన్ను ఎప్పుడు ఒక్క చోట కూడా కుదురుగా ఉండవేంటి అని తిడుతూనే ఉంటుంది. నన్ను



పాఠశాలకు పంపింటానికి మా అమ్మ పడే కష్టాలు ఆ దేవుడు కూడా వర్ణించలేడు.

నేను పాఠశాలకు వెళ్ళేటప్పుడు  నాకు పంపించిన టిఫిన్ బాక్స్ ఎలా పెట్టిందో అలాగు ఇంటికి తీసుకువచ్చేదాన్ని. ఇలా చాలా సార్లు జరగడంతో ఒక రోజు అమ్మ మా స్కూల్‌కి వచ్చి ప్రిన్సిపాల్‌తో గొడవ పెట్టుకుంది. ఇక చేసేదేమీలేక ఆ పాఠశాలా నుండి నన్ను తీసుకువచ్చి మా ఇంటికి దగ్గరగా ఉన్న పాఠశాలలో చేర్పించింది. అప్పటి నుండి అమ్మా స్వయంగా నా దగ్గరికి వచ్చి నాకు అన్నం తినిపించేది.

ఆ పాఠశాలలో ఎటువంటి ప్రోగ్రామ్ ఉన్నా వాటిలో పాల్గొని ఎప్పుడూ మొదటి బహుమతి తీసుకువచ్చేదాన్ని. అలా మొత్తం బహుమతులతో మా ఇల్లు నిండిపోయింది. నా కళ్ళముందు ఎవరైనా డాన్స్‌ని తక్కువగా అంచనా వేస్తే నేను అస్సలు సహించేదాన్ని కాదు. దానిని ఏదో ఒక విధంగా నిరూపించేదాన్ని. నాకు డాన్స్ అన్నా డాన్స్ చేసే వాళ్ళన్నా చాలా ఇష్టం.

మా నాన్నకు బాలయ్య బాబు ఎంతో ఇష్టం. ఆయన యొక్క పాటలు, డైలాగ్స్ ఆయన సినిమాలను చాలా ఇష్టపడుతారు. బాలయ్యబాబుకు ఒక వీర అభిమానీ. నేను మాత్రం జూనియర్ ఎన్‌టిఆర్ కి వీర అభిమానిని. జూనియర్ ఎన్‌టిఆర్, ఎన్‌టిఆర్ అనగానే ఆయన ఒక 1 టేక్ యాక్టర్ డాన్సర్,  సింగర్, మల్టీస్టార్ అసలు ఇవేమీ తెలియని వయసులోనే అతనంటే చాలా అభిమానం. ఆయన యొక్క సినిమాలు విడుదలకాగానే అందులో ఉన్న ప్రతి ఒక్క డాన్స్ నేను నేర్చుకునే దాన్ని. ఆయన సినిమాలో ప్రతీ ఒక్క సీన్స్ ఎన్నో సార్లు చూసే దాన్ని. ఆయన ప్రతీ సినిమా ఒక మంచి సందేశాన్నిచ్చేది.




GOVT School



అందులో ఉన్న ప్రతీ సందేశం, గొప్ప విషయాలు అన్నీ నేను పాఠించేదాన్ని.

ఆయన డైలాగ్స్‌ని గాని వేశాధారణను నేను ఎప్పుడూ ఇమిటేట్ చేస్తూ, నేను కూడా కొంత నేర్చుకునేదాన్ని. న్యూస్‌పేపర్‌లో ఆయన గురించి వచ్చే ప్రతీ ఒక్క ఆర్టికల్ చదివేదాన్ని.

అలా చూస్తుండగానే నా కాలేజ్ డేస్ రానే వచ్చాయి. అప్పుడు డాన్స్ మాత్రమే కాకుండా ప్రతీ ఒక్క కార్యక్రమాలలో ఇంకా చురుగ్గా పాల్గొనేదాన్ని చదువులో కూడా ముందుండేదాన్ని. కాలేజ్ నాకు చాలా నేర్పింది. ఎన్నో అవకాశాలు ఇచ్చింది, కల్పించింది.

అలా ఒక రోజు మా యొక్క టీచర్స్ ఓ గొప్ప కార్యక్రమంలో పాల్గొనటానికి ఒక విద్యార్థిని ఎన్నుకోవాలి అని అనుకున్నారు. అప్పుడు వాళ్ళు నన్ను పిలిచారు. నా యొక్క అభిప్రాయాన్ని కనుక్కున్నారు.

నేను మాత్రం నాకు రెక్కలు వచ్చాయి అన్నట్టుగా చాలా సంతోషంగా ఫీల్ అయ్యాను నా జీవితం ఇప్పుడే మొదలైనట్టుగా అనిపించింది. ఆ కార్యక్రమంలో పాల్గొనటానికి నేను చాలా కష్టపడ్డా కాని, ఏదో తెలియని భయం. ఎంతో మంది గొప్ప గొప్ప కళాకారులను వేదిక పైన చూసేసరికి నా కాళ్ళు కూడా సరిగ్గా నిలవలేవు. ఎంత భయం ఉన్నా ఎక్కడో నా మీద నాకు ఒక గట్టి నమ్మకం ఆ గట్టి నమ్మకంతోనే నేను డాన్స్ మొదలుపెట్టా స్టేజ్ పైన అడుగు పెట్టే ముందు ఆ శివయ్యని తలచుకున్నా. ఇక డాన్స్ మొదలుపెట్టాను నాకు దానిపై ఉన్న ఇష్టం వల్ల అందులో మొత్తం లీనం అయిపోయి ఎంతో ఇష్టంతో చేసా. డాన్స్ చేయటం అయిపోగానే గట్టిగా చప్పట్లు వినిపించాయి. ఇక ఆశబ్దాలు వినగానే నా సంతోషం, కన్నీళ్ళ రూపంలో బయటకు



వచ్చాయి. అక్కడికి గెస్ట్‌గా వచ్చిన వాళ్ళలో ఒక అతను నా వద్దకు వచ్చి "నీవు పాటకు ప్రాణం పోసావమ్మా" అని అంటూ నన్ను దీవించారు.

కాలేజ్‌కి వెళ్ళిన తర్వాత మా ప్రిన్స్‌పాల్, టీచర్స్ మేము కరెక్ట్ అమ్మాయిని పంపించాం మన కాలేజ్ పేరు నిలబెట్టావు అంటూ ఎంతో పోగిడారు. ఇన్ని సంవత్సరాలకు నువ్వు ఈ గొప్ప పేరు ప్రతీష్టలు తీసుకోచ్చావు అని అభినందించారు. ఇక నన్ను క్యాంప్‌కి సెలక్ట్ చేశారు.

కాని నాకు మాత్రం అసలు వెళ్ళాలని లేదు. అసలు ఎవరూ తెలియని ప్రదేశం అక్కడి మనుషులు ఏ విధంగా ఉంటారో, ఏంటో ఇలా ఎన్నో సందేహాలతో ముఖ్యంగా మా అమ్మా నాన్నలను వదిలి వెళ్ళడం అంటే నాకెందుకో దిగులుపట్టింది. అప్పుడు నాకు ఇష్టమైన టీచర్ ఎప్పుడు నన్ను ప్రోత్సహిస్తూ ఉండేది. ఆమే పేరు సునీత మాకు ఇంగ్లీష్ పాఠాలు చెప్తుంది. పాఠాలు చెప్పడమే కాకుండా ఎన్నో మంచి మంచి విషయాలు చెప్పేది.

నేను ఆమె దగ్గరకు వెళ్ళాను. అప్పుడు నన్ను దగ్గరకు తీసుకొని నీకు వచ్చిన గొప్ప అవకాశం నువ్వు అస్సలు వదులుకోకు నువ్వువెళ్ళే చోటులో మంచి వాతావరణం, చుట్టూ పచ్చదనం, చాలా అందమైన ప్రదేశం ఉంటుంది. అసలు హైదరాబాద్ అనగానే గుర్తువచ్చేది హైటెక్‌సిటి, జూబిలీహిల్స్, బంజారా హిల్స్. ఇక నువ్వు వెళ్ళే ఆ ప్రదేశం జూబ్లీహిల్స్ అందులో ఇంటింటికి ఒక కారు, మంచి వాతావరణం ఎంతో విషాలమైన పార్కింగ్ ఏరియా, మంచి లైఫ్ స్టైల్స్ చాలా బాగుంటుంది.



ఇవ్వన్నిటీకి మించి, నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని మేడమ్ అన్నారు. సరే నాకు ఒక అవకాశం




GANGOTHRI RAMAGIRI



వచ్చింది అని అనుకున్న క్యాంప్‌కి వెళ్ళడానికి సిద్ధమయ్యా. అమ్మానాన్నలకు పంపాలని లేకపోయిన నా సంతోషం కోసం చిరునవ్వుతో నన్ను పంపారు. అక్కడికి వెళ్ళాక అంత మేడం చెప్పినట్టుగా ఉంది. మేడంగారు చెప్పిన మాటలు గుర్తుకువచ్చాయి. ఆరోజు సాయంత్రం వెల క్యాంప్‌కి వచ్చిన వాళ్ళందరినీ ఒక చోట కూర్చోబెట్టారు. అక్కడ ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయో, అన్నింటి గురించి క్లుప్తంగా వివరించారు.

ఇంకా మమల్ని చివరి ప్రదర్శన (ఫైనల్స్) కోసం, సిద్ధం అయి ఉండాలని చెప్పారు. మా క్యాంప్‌లో ఒక అతను లేచి ఫైనల్స్ ఎక్కడ సార్! అని అడిగాడు.

అప్పుడు ఆ సార్ హైదరాబాద్‌లో "లలిత కళా తోరణం అనే ప్రదేశంలో ఉంటుంది" అని చెప్పారు. అక్కడ ఎన్నో పెద్ద పెద్ద కార్యక్రమాలు జరుగుతాయి. నేను ప్రాక్టీస్ మొదలుపెట్టాను.

మాకు ప్రాక్టిస్ మొదలుపెట్టారు. అప్పుడు మా ప్రోగ్రామ్‌కి ఆర్గనైజర్ వచ్చారు. ఆయనతో ఎంతో మంది గెస్ట్‌లు కూడా వచ్చారు. అయితే ప్రోగ్రామ్ ఆర్గనైజర్ వాళ్ళ కొడుకు పేరు రిషిబాబు అతను నన్ను వింతగా, ఎంతో ఆసక్తిగా చూసారు. అతని అసలు పేరు రిషి చంద్ర కానీ అందరూ ముద్దుగా బాబుగారు, రిషి బాబు అని పిలుస్తారు. ఆ తరువాత రోజున అతను మళ్ళీ వచ్చాడు. నాదగ్గరకు వచ్చి నువ్వు చాలా అందంగా ఉన్నావు. నీ పేరెంటి అంటే... మయూరి అని చెప్పాను. లేదు నీ పేరు నాట్యమయూరి అని అన్నాడు. నీ అందానికి తగ్గట్టుగా దేవుడు నీకు నృత్య కళా ప్రదర్శించారు.



నీలో ఏదో స్పెషాలిటీ ఉంది అన్నాడు. ఇలా మెల్లిగా నాకు మాత్రమే వినిపించేటట్లుగా అన్నాడు. మళ్ళీ

యధావిధిగా అసలు ఏమి అననట్టుగా గట్టిగా అందరికీ వినిపించేలాగా అందరిలో నువ్వు చాలా భిన్నంగా డాన్స్ చేస్తున్నావు. నీకు మంచి భవిష్యత్తు ఉంది అని అన్నాడు. అలా అన్న తర్వాత చాలా సేపటికి నేను నా మువ్వలపట్టీలను తీసేసి, నీళ్ళు తాగటానికి బయటకు వచ్చాను.

గ్లాస్‌లో వాటర్ త్రాగి, ఆ గ్లాస్‌కి కిందికి దింపేసరికి నాకళ్ళముందు రిషిబాబు కనిపించాడు. అలా హఠాత్తుగా ముందుకు వచ్చేసరికి నా గుండె గట్టిగా కొట్టుకుంది. చేతులు చల్లబడ్డాయి ఆయన నా కళ్ళల్లోకి చూస్తూ నీతో ఒక విషయం చెప్పాలి, ఈ రోజు సాయంత్రం నీకు ఇష్టమైన ఒక ప్రదేశం ఉందిగా అక్కడికి రా నేను ఎదురుచూస్తూ ఉంటాను.

నీకు అసలు ఇష్టం ఉన్నా లేకపోయినా నువ్వు వస్తావు, వస్తున్నావు నా సమాధానాన్ని కూడా వినకుండా వెళ్ళిపోయాడు. నేను మాత్రం నాకు ఇష్టమైన ప్రదేశం ఏంటా అని ఆలోచిస్తూ ఉండిపోయా. ఇక వెంటనే నేను ఎప్పుడు బాధ కలిగినా మా బిల్డింగ్ వెనక ఒక మంచి ప్రదేశం ఉంటుంది, అక్కడికి వెళ్ళి నృత్య కళాకారుడు దేవతకి ప్రణామం పెట్టి నాట్యం చేసేదాన్ని అయితే ఆ రోజు వెళ్ళాలా వద్దా అన్న సందేహంలో ఉన్నప్పుడు మా స్నేహితురాలు “స్నేహలత” నాకు ఇలా చెప్పింది. అతను అసలే మన ఈవెంట్ ఆర్గనైజర్ ఓబుల్ పతి యొక్క కొడుకు కాబట్టి నువ్వు వెళ్ళడమే మంచిది లేకపోతే వాళ్ళు గొప్పవాళ్ళు ఏదనుకుంటే అది చేయగలరు. అనగానే నేను వెళ్ళాను అక్కడ ఒక బైక్ కనిపించింది. దాన్ని చూసి అతను వచ్చాడు అని అనుకున్నా. నేను భయంగా లోపలికి కాలుపెట్టాను. అప్పుడు వెనక నుండి వచ్చి నన్ను భయపట్టించ్చారు. అయితే నేను వెంటనే ఇలా అన్నాను నాకు ఇది చాలఇష్టమైన ప్రదేశం అని నీకు ఎలా తెలుసూ!







GANGOTHRI RAMAGIRI



అనగానే అతను నువ్వు మొదటి రోజు వచ్చినప్పుడు నీ మొహంలో ఈ ప్రదేశాన్ని చూసినప్పుడు ఒక కాంతి కనిపించింది.

ఇక అప్పట్నుంచి నీకు బాధగా ఉన్నా సంతోషంగా ఉన్నా ఇక్కడికి వచ్చి కూర్చొవడం, డాన్స్ చేయడం. నేను రోజు చూసాను అని చెప్పి ప్రక్కన ఉన్న ఒక గులాబి మొక్క చెట్టులో నుండి ఒక పువ్వు తెంపి' “నువ్వు నాకు చాలా ఇష్టం. నేను నీకు ఎలాంటి కష్టం కలుగకుండా నా జీవితం అంతా కాపాడుకుంటా” అని అనగానే అసలు నా గురించి మీకు ఏమి తెలుసు అని నాకు మీరు ప్రపోస్ చేస్తున్నారు. అంటే నిన్ను నేను ఇప్పుడే కాదు నువ్వ ఈ క్యాంప్‌కి రాకముందే చూసాను.

నిన్ను చూడగానే అనుకున్నా నువ్వు నా కోసమే పుట్టావు అని అనిపించింది. నీ మొహంలో అమాయకత్వం. చురుకుతనం, పెద్దలకు గౌరవం ఇవ్వడం, అన్నింటినీ మించి నాట్యం పట్ల నీకున్న ఇష్టం, గౌరవం నాకు చాలా నచ్చింది.

నాకు అతని మాటలో నిజాయితీ కనిపించింది. ఏ అమ్మాయికైనా ఇంతకంటే ఇంకేం కావాలి అని అనుకొని పువ్వుని తీసుకున్నా. తీసుకొని నవ్వుతూ వెళ్ళిపోయా నేను హఠాత్తుగా తిరిగి చూసేసరికి అతను కోతిలా గంతులు వేస్తూ ఉన్నాడు. నేను అయ్యో! అనుకొని వెళ్ళిపోయాను.

ఇలా రోజు మా డాన్స్ క్లాస్‌కి నన్ను కలవడానికి వచ్చాడు. రోజు నాకోసం ఏదో ఒక కొత్త బహుమతి, తీసుకురావడం, నన్ను ఎన్నో విధాలుగా నవ్వించడం, నన్ను కొత్త కొత్త ప్రదేశాలకు తీసుకెళ్ళడం, నన్ను ఒక చిన్న పిల్లలాగా చూసుకున్నాడు. నిజంగానే అతను చెప్పినట్లుగా కొత్త ప్రపంచాన్ని చూపించాడు. ఆ ప్రేమ చూస్తే నాకు మా నాన్న ఏవిధంగా నన్ను చూసుకునేవాడో



అదే విధంగా అతను నన్ను చూసుకున్నాడు.

బహుషా మా నాన్నలాగ కొన్ని పోలికలు ఉండటం వల్లనేమో అతను దగ్గరవుతున్నట్టుగా అనిపించంది. అతనితో ఉన్నప్పుడు అసలూ ఏ బాధ కూడా నాకు ఉన్నట్టు అనిపించలేదు. ఒక రోజు నేను నడుచుకుంటూ నా గదికి వెళ్ళేటప్పుడు ఒక అమ్మాయి నాకు ఎదురుగా వచ్చింది. హఠాత్తుగా ఆమె నాకు తగిలింది. ఆమె దగ్గర నుండి కొన్ని డ్రగ్స్ ప్యాకెట్స్ కింద పడ్డాయి. వాటిని చూడగానే నేను షాక్‌లోనే ఉండిపోయా. ఇక ఆమె వాటికి హడవిడిగా తీసుకొని ఒక రూమ్‌కి వెళ్ళడం గమనించా నేను అందులోకి వెళ్ళెసరికీ మగవాళ్ళు, ఆడవాళ్ళు తేడా లేకుండా డ్రగ్స్ బానిస అయినట్టు అనిపించింది. ఇంత పవిత్రమైన ప్రదేశంలో వారిని చూసి ఆ పనిని చూసి నేను తట్టుకోలేకపోయాను.

వాళ్ళు నన్ను చూసి ఇలా అన్నారు. ఏంటి మయూరి నువ్వు మా దాంట్లో కలిసిపోతావా అనగానే నా నోట్లో నుండి వాళ్ళని తిట్టడవే, ఏమీ ఆలోచించకుండా చాలా తిట్టేసా. కాని వాళ్ళు మాత్రం మొత్తం మత్తుకు బానిసైపోయారు. నేను అన్న మాటాలు కూడా వారికి ఇంకా అర్థం కాలేదు.

అందులో కొంతమంది నువ్వెంటే మాకు చెప్పేది అంటూ నాపైన పైనకి రావడంతో నేను బయటికి పరుగులు తీసా వాళ్ళు నా వెంట పడ్డారు. అదే సమయంలో నా ముందు రిషిబాబు ప్రత్యక్షమయ్యాడు. వాళ్ళకు ముందు మాటలతో చెప్పాడు. కాని వాళ్ళు మాత్రం పెడచెవిన పెట్టారు. రిషిబాబుకి కోపం వచ్చి అందరినీ కొట్టాడు.



నాకు చాలా సంతోషంగా అనిపించింది. నాకు ధైర్యం వచ్చినట్టుగా, వెయ్యేనుగులబలం వచ్చినట్టుగా





GANGOTHRI RAMAGIRI



అనిపించింది. నేను ఈ విషయం గురించి క్యాంప్ హెడ్‌కి ఇన్‌ఫామ్ చేస్తాను అంటే వాళ్ళు స్టూడెంట్స్ ఇప్పుడు నువ్వు వాళ్ళ గురించి చేప్తే వాళ్ళు జీవితాలు నాశనం అవుతాయి. అని నన్ను అతను చెప్పనివ్వలేదు.

ఫైనల్స్‌కి రెండు రోజులు ఉందీ అనగా నేను సిద్ధంగా ఉన్నాను. నా కష్టానికి ఫలితం దొరుకుతుంది. అన్న సంతోషంలో ఉన్నాను. అప్పుడు మా ఈవెంట్ ఆర్గనైజర్ మా దగ్గరికి వచ్చి మీకు ఒక స్పెషల్ సర్ప్రైస్ మన ఈవెంట్‌కి జూనియర్ ఎన్‌టిఆర్ చీఫ్ గెస్ట్‌గా వస్తున్నారు అని చెప్పగానే నా కళ్ళు అసలు ఒక దగ్గర కుదురుగా లేవు. ఈ జన్మకి ఇది చాలు అని అనుకున్నా. ఎప్పుడెప్పుడు రెండు రోజులు గడుస్తాయి అని అనుకుంటున్న సమయంలో రిషిది కూడా అదే రోజు పుట్టిన రోజు అని తెలిసింది.

నేను చాలా సంతోషంగా ఫీల్ అయ్యాను ఒకే రోజు ఎన్నో మంచి విషయాలు జరుగుతున్నాయి అని అనుకున్నా ఆరోజో రానే వచ్చింది. నా మొత్తం దృష్టి డాన్స్ పైనే ఉంది. కాబట్టి రిషి పుట్టిన రోజు కూడా అంతగా పట్టించుకోలేదు. కాని రిషి నా దగ్గరికి వచ్చి ఈవెంట్‌కి ఇంకా '3 గంటలు' ఉంది కదా పదా నా పుట్టిన రోజుకి ఒక పార్టీ ఇస్తా అనగానే నేను ఒప్పుకోలేదు. అయిన సరే అతను వచ్చే వరకు పట్టుపట్టాడు ఇంకా సరే పోనిలే కనీసం బర్త్‌డే విషేస్ కూడా చెప్పలేనుగా వెళ్తాను అని అనుకున్నా, అయితే దానికి ముందు నా ఇవెంట్‌లో మాత్రం నేను ఖచ్చితంగా పాల్గొనాలి అని చెప్పాను. అప్పుడు ఆయన సరే అని అన్నారు.

నేను మొత్తం ఏంతో అలంకరించుకొని చాలా అందగా రెడీ అయ్యాను. నా కళ్ళకు కాటుక ఎంతో అందంగా ముఖంలో కనిపించే కలయికలు కళ్ళ ద్వారానే కనిపిస్తాయి. కాబట్టి కళ్ళకు



కాటుకు పెట్టాను పాటకు ప్రాణం పోయాలంటే మువ్వలశబ్దం తప్పనిసరి . కాబట్టి కాలికి మువ్వలపట్టీలు పెట్టుకున్నా ఇవ్వన్నీ చూసి రిషి నిన్ను నేనే దగ్గరుండి దింపేస్తా అని భరోసా ఇచ్చాడు.

ఇంకా నా ఈవెంట్ అయ్యేంత వరకు నాతోఉండి నా గెలుపు అతని కళ్ళతో చూసి బహుమతి ఇద్దరం కలిసి తీసుకొని వద్దాం అని అన్నాడు. నేను అతన్ని నమ్మి, నా ఈవెంట్‌ని వదిలివెళ్ళాను. పార్టీకి తీసుకెళ్ళాడు అక్కడ కేక్ కటింగ్ అయిపోయింది. అందరిలాగె నేను కూడా కూల్‌డ్రింక్స్ తీసుకున్నాను. అది తాగిన కొద్ది సేపటికి నాకు స్పృహ కోల్పోతున్నట్లు అనిపించింది. కాసేపటికి కళ్ళు తెరిచి చూసేసరికి ఒక గదిలో, మంచంపై బట్టలు లేకుండా ఉన్నానని నాకు అర్థం అయింది. నా ఎదురుగా నాలుగురు వ్యక్తులు మద్యం సేవిస్తూ కూర్చున్నారు. వాళ్ళను చూసి నాకు భయంతో ఒళ్ళంత చమటలు పట్టాయి. ఏం చేయాలో అర్థంకాక పెద్దగా అరిచాను. కాని నా అరుపులు బయట వరకు చేరుకోలేదు. నా అరుపులు విన్న ఆ నలుగురు వ్యక్తులు నా దగ్గరకు వచ్చి చాలా కొట్టి నన్ను చిత్రహింసలకు గురిచేశారు. ఆ సమయంలో ఆ నలుగురిలో ఉన్న ఒక వ్యక్తి ఎవరికో ఫోన్ చేసి రమ్మని చెప్పినట్లు నేను గమనించాను. నన్ను వాళ్ళు హింసస్తున్నా సమయంలో రిషిబాబు వచ్చాడు. నన్ను కాపాడాటానికి వచ్చాడేమో అని రిషిబాబు దగ్గరికి పరుగేత్తాను. గదిలో జరిగిన విషయం మొత్తం ఏడుస్తూ చెప్పటం మొదలు పెట్టాను. అది చూసి కూడా రిషిబాబు ఏం మాట్లడకుండా సిగరెట్ తాగుతూ నిల్చున్నాడు.

ఎందుకు ఏం మాట్లాడటం లేదు అని నిలదీస్తున్నప్పుడు నా చెంపపైనా గట్టిగ లాగిపెట్టి కొట్టడంతో కింద పడ్డాను. పక్కన ఉన్న నాలుగురు వ్యక్తులనుండి ఒక అతను ముందుకు వచ్చి నీకు ఈ పరిస్థితి రావడానికి కారణం వీడే (రిషిబాబు) నిన్ను




HAPPY
BiRTH DAY
kepp
Smil
Rishi Babu



ప్రోగ్రాంకి సెలక్ట్ చేసింది, నిన్ను కావాలని ప్రేమ పేరుతో మోసం చేసింది, నిన్ను ఫైనల్స్‌కి వెళ్ళనివ్వకుండా బర్త్‌డే పార్టీ అని సాకుతో ఇక్కడి వరకు తీసుకొచ్చింది ఎవరో కాదు రిషిబాబు. అది విన్న నా గుండె 16 ముక్కలు అయినట్టు ఇంకా నేను బ్రతికి లాభం లేదు అనిపించింది. వీటి అన్నింటికి కారణం ఏంటి అని అడుగుతున్న సమయంలో అక్కడికి ఒక అమ్మాయి వచ్చింది. ఆమెను దగ్గరకు తీసుకొని రిషిబాబు ఇలా అన్నాడు.

"ఈమె ఎవరో తెలుసా"? " నా కళలరాకుమారి" "నా జీవిత భాగస్వామి" ఈమె కోసం నేను ఏదైనా చేస్తాను. ఈమె అంటే నాకు చాలా ఇష్టం. నువ్వు తనకంటే అందంగా ఉండటం, అన్నింటిలో ముందు ఉండటం తనకు నచ్చలేదు. అలాంటి తన సంతోషానికి నువ్వు అడ్డురావటం నాకు నచ్చలేదు. నిన్ను చాలా సార్లు చంపాలి అనుకున్న కాని సాధ్యం కాలేదు. అందుకే ప్రేమ పేరుతో మోసం చేయాల్సి వచ్చింది. ఇదంతా విని నేను కన్నీరు కారుస్తూ "నన్ను విడిచి పెట్టండి ఇక్కడ జరిగింది ఎవరికీ చెప్పను, మీ కంటికి కనిపించకుండా దూరంగా వెళ్ళిపోతాను, నాకు మా అమ్మానాన్న కావాలి, వాళ్ళని చూడాలని ఉంది. దయచేసి నన్ను వదిలేయండి" అని ఎంతో బ్రతిమిలాడాను.

ఎంతో బ్రతిమిలాడినా నన్ను కనీసం కనికరించలేదు నా జీవితంలో జరిగిన ప్రతీ ఒక సంఘటన నా కళ్ళ ముందు కనిపించింది. ఒక వైపు నేను స్పృహ కోల్పోయి కిందపడి ఉన్నాను అక్కడ జరిగేది ఏది నాకు సరిగ్గా అర్థం కావట్లేదు. వాళ్ళు మాత్రం ఇలా అనటం విన్నాను. " దీన్ని ఇలానే వదిలేస్తే ఇంకా ఎక్కడికెళ్ళైనా డాన్స్ మొదలుపెడుతుంది. ఇనుప రాడ్స్ ఉన్నాయి కదా వాటితో దాని తలపగలకొట్టండి అని అన్నారు. తరువాత నన్ను చాలా కొట్టారు. ఇక్కడ చంపితే అనుమానం వస్తుందని



రాత్రి ఒంటి గంట సమయంలో ఆ రాక్షసుడు ఓబుల్‌పతి కార్‌లో తీసుకొని పవిత్రమైన మా కాలేజ్‌లో చంపాలని అనుకున్నారు.

కాలేజ్‌కి తీసుకెళ్ళిన తర్వాత నన్ను చివరి అంతస్తులో ఉన్న నాలుగవ గదిలోకి తీసుకెళ్ళారు. అక్కడ నా నోటికి కట్టిన తెల్లని చున్ని రక్తపు మరకలతో ఉంది దానితో నాకు ఉరి వేద్దామని అనుకున్నారు. అందుకని దాన్ని తీసుకొని ఫ్యాన్‌పై పడేసారు. నా చేతి యొక్క రక్తపు మరకలు గోడలపై ముద్రలు పడ్డాయి. నన్ను ఉరి పోయాలని అనుకున్న ఆ ప్రయత్నించే సమయంలో నా కాలి యొక్క మువ్వలు తెగిపోయి ఒక అందమైన శబ్దంలో చెల్లాచెదురవుతాయి. వాళ్ళు ఎంత కొట్టినా చావకపోవటంతో నన్ను మెట్లపై నుండి ఈడ్చుకుంటూ స్మశానంలోకి తీసుకెళ్ళారు. ఆ సమయంలో కుక్కలు కూడా విశ్వాసం చూపించాయి. అవి కూడా నా చావుకు అడ్డుపడ్డాయి. కాని వాటిని కూడా వీళ్ళు వారి చేతుల్లో ఉన్న రాడ్స్‌తో కోట్టారు.

చివరికి నేను బ్రతికి ఉన్నప్పుడే పూడ్చిపెట్టారు. అప్పుడే అనుకున్న " చావు మనిషికి మాత్రమే ఆత్మకి కాదు" నేను కచ్చితంగా తిరిగి వస్తాను అని అనుకున్నా. ఎందుకో అనిపించింది ఆ దేవుడు నాపై కరుణ చూపి నా కోరిక నెరవేరుస్తాడని. ఆ దేవుని పైన భారం వేసి కళ్ళు మూసాను. ఆ రాక్షసులు మా కాలేజ్‌కి మళ్ళీ వెళ్ళి నాలుగవ చివరి అంతస్తులో ఉన్న నాలుగవ గదికి వచ్చి అక్కడ నా నాట్య ఆభరణాలు, చీర, మువ్వలు అన్నీ ఒక పెట్టేలో పెట్టారు. అక్కడ మొత్తం ఎలాంటి ఆధారం లేకుండా శుభ్రం చేశారు.







GANGOTHRI RAMAGIRI





నా తల్లిదండ్రులు నాకోసం వెదకని చోటే లేదు పోలీస్ స్టేషన్‌కి వెళితే "ఈమె ఎవరితో లేచిపోయిందో అంటూ వెటకారంగా మాట్లాడారు.

"మయూరి తన కోరికను ఎలా నెరవేర్చుకుంది?"
"ఆ కిరాతకులను ఎలా చంపింది?"



మయూరిని చంపిన 15 రోజులతర్వాత రిషిబాబు మరియు మిగిలిన వాళ్ళందరికి ఒక సమయంలో కొన్ని వింత వింత సంఘటనలు జరిగాయి. వారికి తెలియని దృష్యం వారిని వెంటాడుతున్నట్లు అనిపించింది. ఒక రోజు వీళ్ళంతా కారులో ప్రయాణిస్తుండగా ఒక స్వామీజీ అడ్డుపడి “ మీరు ఏదో తప్పు చేశారు మీకు నరకం తప్పదు మీ జీవితానికి ఇదే ఆకరి మలుపు” ఆకరి మలుపు ఆకరి మలుపు... ఇలా అంటూ అక్కడి నుండి వెళ్ళిపోతాడు.

వీళ్ళు మాత్రం వెటకారంగా మాట్లాడతారు. తర్వాత కారులో కూర్చున్న అక్కడి నుండి వెళుతుండగా మధ్యలో ఒక అమ్మాయి నీడ రూపంలో వెళ్ళినట్లుగా అనిపిస్తుంది. ఒకేసారి కారు బ్రేక్ వేస్తారు వారికి ఒళ్లంతా చెమటలు పడుతాయి. వారు కంగారు పడతారు. కాని వారు ఎదో భ్రమ అనుకొని డాన్స్ ప్రోగ్రామ్‌కి వెళతారు. అక్కడ ప్రోగ్రాం మొదలు కాగానే గెస్ట్‌లు వచ్చారు. మయూరి యొక్క కష్టాన్ని అర్థం చేసుకున్న పౌర్ణిమ తనకు తప్పకుండా సహాయం చేస్తానని మాటిచ్చిన పౌర్ణిమ, మయూరి యొక్క ఆత్మను తన లోపలకి ఆహ్వానించి ప్రోగ్రాంలో నృత్య ప్రదర్శనకి సిద్ధమవుతుంది.

స్టేజ్ పైన Next Perfomance by Pournima అని పిలవగానే కంటికి నిండుగా కాటుకా పెట్టుకుని కాలికి మువ్వలు కట్టకోని, చాలా అందంగా తయ్యారై పౌర్ణిమ వస్తుంది కాని అలా నాట్యం సగం వరకూ వచ్చాక రిషిబాబు మిగిలినా వారి ఫ్రేండ్స్ ఇలా అంటూ, ఆమెని ఎక్కడో చూసినట్టుంది అంటూ ఆశ్చర్యపోతారు. అయితే అదే సమయంలో పౌర్ణిమా బదులు మయూరి వచ్చినట్లు వీరికి మాత్రమే కనిపిస్తుంది.







GANGOTHRI RAMAGIRI



వీరు భయపడి ఆడిటోరియం బయటకు వెళ్ళదాం అని పరిగెడతారు అప్పుడు మయూరి వీరి ముందు వచ్చి నిలబడుతుంది. వీళ్ళను ప్రతీ ఒక్కరినీ పరిగెత్తిచ్చి మరీ చంపేస్తుంది. వాళ్ళంతా ఈమే పెట్టే భయానికి చనిపోతే బాగుంటుంది అన్నట్లుగా చిత్రహింసలు పెట్టింది. రిషిబాబు దగ్గరకు వెళ్ళి నేను ఆ రోజు మీకన్నా ఎక్కువగా బ్రతిమిలాడాను అయినా సరే నన్ను బ్రతికున్నప్పుడే పూడ్చిపెట్టారు. నన్ను ప్రేమ పేరుతో మోసం చేశావు. మా అమ్మానాన్నలను ఒంటరి చేశారు. నన్నే నమ్ముకున్న తుమ్ముడు కూడా ఒంటరైపోయాడు. “అసలు ఏమనుకుంటారు రా! ఆడపిల్ల అంటే” ఆ దుర్గాభవానిల ప్రతిరూపం. బూడిదకు కూడా దహనం అయిపోతారు.

ఏ ఆడపిల్లనైనా మరో దృష్టితో చూస్తే గుర్తుపెట్టుకోండి. పంచభూతాల సాక్ష్యంగా మీ అంతం తప్పనిసరి. అంటూ వారిని చంపేసింది. మరో వైపు స్టేజీపైన కార్యక్రమం కూడా పూర్తిఅవ్వగానే ప్రతీ ఒక్కరూ చప్పట్లు కొట్టారు. గెస్ట్‌లు లేచి నిలబడి పాటకు ప్రాణం పోసావు అంటూ బహుమతిని ఇచ్చారు.

మా అమ్మానాన్నలు కూడా ఆ కార్యక్రమానికి వచ్చారు. పౌర్ణిమ దగ్గరకు వచ్చి నిన్ను చూస్తే నా కూతురు గుర్తుకు వచ్చిందమ్మా. అనగానే ఆమే కంట్లో నుండి కన్నీలు వచ్చాయి. అప్పుడే తను అమ్మా! అని అనగానే తన రూపం మారిపోయి మయూరిలాగా కనబడుతుంది. ఆమెకు జరిగిన సంఘటన మొత్తం చెప్పగానే గుండె పగిలేలా ఏడ్చారు.

ఒక్కగానొక్క కూతురు అల్లారు ముద్దగా పెంచుకున్నాము. చివరకు నా బంగారు తల్లీకి ఈ పరిస్థితి వస్తుందని కళలో కూడా అనుకోలేదు అంటూ కిందపడి ఏడుస్తారు.

అలా ఏడుస్తున్న తల్లిదండ్రులను ఓదారుస్తూ మీకోసం నేను ఎంతో చేద్దాం అని అనుకున్నా నన్ను క్షమించండమ్మా. మీతో నేను ఎక్కువ రోజులు గడపలేకపోయాను.

అంటూ కళ్ళు తిరిగి కింద పడిపోతుంది. తర్వాత పౌర్ణిమా కళ్ళు తెరిచి చూస్తుంది. వారి అమ్మా నాన్నలతో ఇలా అంటుంది. మీకు నేను ఉన్నానమ్మ, మీకు ఏ కష్టం రాకుండా నేను చూసుకుంటాను. అని చెప్పి భరోసా ఇస్తూ వారిని దగ్గరకు తీసుకుంటుంది.

అదే సమయంలో మయూరి తన కళ్ళ ముందు చిరునవ్వుతో మాయమైపోతుంది. చివరకు మయూరి ఆత్మ శాంతిచింది.

## సందేశం....

ప్రపంచంలో ఎంతటి వాడైనా, ఎంత ఆస్తి ఉన్న వారైనా ఎంతటి పేరు, పలుకుబడి ఉన్నా వాళ్ళు అయిన తప్పు చేస్తే వారికి ఏదో ఒక రోజు శిక్ష తప్పదు.

ఎప్పుడైన ఎక్కడైన ఏ ఆడపిల్లకి అన్యాయం జరిగినా అక్కడ నాట్యమయూరి ఉంటుంది.

**Be Careful....**





## About the Author



**Natyamayuri** presents the awe of horror fiction with enthralling illustrations and spine chilling turn of events unfolded in thirteen chapters, sectioned into two parts from an individualised point of view of the author. The work rises fascinatingly, transcending the usual narrative and context of horror fiction, and at the same time condensed into something so immediate, so intriguing, that everything seem to unravel within the possibility of the young author's very own experiences. Inside its total drama, a total breathtaking narrative; inside its revolt, stands as a panorama of artistic triumph. Natyamayuri is a mysteriouspiece of workin itself— or, rather, its horror weaved into the very language and art of the story is the very reason for its mystery.

Gangothri Ramagiri is passionate about dance and has performed in many national level dance programs across the country. Her parents Kavitha and Lingam Ramagiri are the strong pillars of support to the young dancer and writer. Gangothri is currently pursuing B.Com (General) III year from TSWRDC (W), Nizamabad. She hails from Jalalpur Village, Nizamabad district, Telangana.

SCHOOL OF
EMERGING WRITERS
www.schoolofemergingwriters.com

ISBN 978-93-95944-15-1
9 789395 944151

Rs. 150/-